నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం 24 డిసెంబర్ 2025
వైఎస్ఆర్ కడప
పేజీలు - 08





### సమిష్టి కృషితోనే
# విజయం సాధ్యం



**2029లో వైకాపా పార్టీ విజయం సాధిస్తుంది**

**సమిష్టిగా పోరాడాలని సూచన**

**ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిన కూటమి ప్రభుత్వం**

**మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి**

**పులివెందుల మేజర్‌న్యూస్: వైకాపా ప్రజాప్రతిథులు, నాయకులు, కార్యకర్తలంతా కష్టించి పని చేస్తే 2029లో వైకాపా పార్టీ విజయం సాధిస్తుందని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. మూడు రోజుల కడప జిల్లా పర్యట న నిమిత్తమై మంగళవారం బెంగళూరు నుండి ప్రత్యేక హెలికాప్టర్ లో బయలుదేరి పులివెందులలోని బాకరాపురం హెలీపాడ్ కు చేరుకున్నారు. హెలిపాడులో మాజీ సీఎంకు వైకాపా ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.** కడప ఎంపీ అవినాష్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ మనోహర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ లతోపాటు పలువురు వైకాపా నాయకులు జగన్మోహన్ రెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్డు మార్గం ద్వారా బాకరాపురంలోని క్యాంపు కార్యానికి చేరుకున్నారు. అనంతరం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ప్రజల వినతులను స్వయంగా స్వీకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అమలు కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, కానీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తుక్కిందని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తోందని ఇక మూడు సంవత్సరాలు ఓపిక పట్టండి మన ప్రభుత్వం వస్తుందని ఆయన జోష్యం చెప్పారు. వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలంతా సమిష్టిగా పోరాడితే 2029 లో మన ప్రభుత్వం వస్తుందన్నారు. ఇటీవల కడప నూతన మేయర్ గా ఎన్నికైన పాకాల సురేష్ ను కండువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇందుకు అందరూ ఎన్ని ఆటు పోట్లు ఎదురైన సమిష్టిగా పోరాడాలని ఆయన వైకాపా శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి, సతీష్ కుమార్ రెడ్డి, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురాం రెడ్డి,మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష లతోపాటు వైకాపా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ల నిర్మాణ పనులను
# పరిశీలించిన కలెక్టర్

**చెన్నూరు, ఖాజీపేట పనులు పరిశీలన**



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** చెన్నూరు మండలంలోని కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి మంగళవారం మధ్యాహ్నం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం అమలులో ఉన్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు సంబంధించి నిర్మిస్తున్న కిచెన్ షెడ్లపై ..మిగతా 2పేజీలో

### ఖాజీపేటలో..




ఖాజీపేట ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు.ప్రస్తుతం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద నిర్వహణలో ఉన్న కిచెన్ షెడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఇంజనీరింగ్ అధికారులకు మోడల్ కిచెన్ షెడ్ నిర్మాణానికి సంబంధించిన పలు కీలక సూచనలు ..మిగతా 2పేజీలో

### సాంకేతిక పరిజ్ఞానం
# పెంపొందించుకోవాలి

**పోలీస్ సిబ్బందికి ఐ.టి ఆధారిత అప్లికేషన్ల నైపుణ్యాల పెంపొందించే శిక్షణ**

**ఎస్.పి నచికేత్ విశ్వనాథ్**




**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకుంటూ మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 'పెన్నార్' పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ సిబ్బందికి ఐ.టి ఆధారిత అప్లికేషన్ల నైపుణ్యాల పెంపొందించే రిఫ్రెషర్ శిక్షణ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు. సి.సి.టి.ఎన్.ఎస్, సి.డి.ఆర్ ఎనాలిసిస్, టవర్ డంప్ ఎనాలిసిస్, ఎ.పి-కాప్స్, ఈ-సాక్ష్య, తదితర సాంకేతికపరమైన దర్యాప్తు నైపుణ్యాలపై పట్టు సాధించాలన్నారు. ఎన్.సి.ఆర్.పి పోర్టల్, మీ సేవా పోర్టల్, పి.జి.ఆర్.ఎస్ పోర్టల్‌లలో ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకునేలా నైపుణ్యం పెంపొందించుకోవాలని ఎస్.పి సూచించారు. పూర్తి స్థాయిలో టెక్నికల్ స్కిల్స్ సాధించేవరకూ ప్రత్యేక ..మిగతా 2పేజీలో

### భవిష్యత్ అవసరాలను తీర్చేందుకు
# క్వాంటం టెక్నాలజీ

**ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా**

**వేంపల్లె మేజర్‌న్యూస్:** భవిష్యత్ అవసరాలను తీర్చేందుకు క్వాంటం టెక్నాలజీ ఎంతో అవసరమని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ కుమారస్వామి గుప్తా అన్నారు. క్వాంటం టెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్ లో శిక్షణ పూర్తి చేసుకున్న రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 54 వేల మంది విద్యార్థులను ఉద్దేశించి ఏపి సిఎం చంద్రబాబు ఆన్లైన్ ద్వారా మాట్లాడారు. భవిష్యత్ తరాలకు కావాల్సిన సాంకేతికతను అందరికీ చేరవేసే విధంగా విద్యా, ఉపాధి అవకాశాలు ఉండాలని, సిలికాన్ వ్యాలి తరహా అమరావతిలో క్వాంటం వ్యాలీ ఉండాలని, వీటికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగ పడుతుందని సిఎం చంద్రబాబు తెలియజేశారు. అలాగే శిక్షణ పొందిన విధ్యార్థులకు సర్టిఫికేట్‌లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ డా. సుధాకర్ రెడ్డి, క్వాంటం టెక్నాలజీస్ కోఆర్డినేటర్ భాస్కరయ్య, విధ్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




### చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్‌లో
# రికార్డుల తనిఖీ



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలం స్థానిక పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ వెంకటేశ్వర్లు బుధవారం రికార్డుల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని కేసు డైరీలు, జనరల్ డైరీ, పెండింగ్ కేసులు, నిబంధనల అమలు తదితర రికార్డులను ఆయన పరిశీలించారు. రికార్డులు సక్రమంగా నిర్వహించడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. కేసుల విచారణలో వేగం పెంచి, న్యాయపరమైన విధానాలను కచ్చితంగా పాటించాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ బాల మద్దిలేటి, ఎస్సై శ్రీనివాసులు రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైన చర్యలను మరింత పటిష్టం చేయాలని డీఎస్పీ సూచించారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
బుధవారం
24 డిసెంబర్ 2025

# సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

శ్రద్ధ తో కోర్స్ నేర్చుకోవాలన్నారు. నేర్చుకునే క్రమంలో సందేహాలుంటే మళ్ళీ అడిగి తెలుసుకోవాలన్నారు. వృత్తిపరమైన సమస్యలుంటే తనదృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎ.మధుమల్లేశ్వర రెడ్డి, ఐ.టి కోర్ టీమ్ సిబ్బంది, జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

# సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)



ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు.మోడల్ స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్మాణానికి అనుగుణంగా పనులు చేపట్టాలని స్లాబ్ లెవెల్‌లో ఉన్న కిచెన్ షెడ్లలో అవసరమైన మార్పులు-చేర్పులు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే పాఠశాల ప్రాంగణంలోని కిచెన్ షెడ్ పరిసర ప్రాంతాలను పరిశీలించి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్స్ నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్,పీఆర్ ఎస్ఈ మద్దన్న,పీఆర్,ఎస్-ఎస్ఏ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు,తహసీల్దార్ సరస్వతి,ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు,ఎంఈఓలు గంగిరెడ్డి,సునీత,ఏఈ ఉమామహేశ్వర రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.


# డిగ్రీ కళాశాల ఓ.బి.ఎస్. చైర్మన్‌లతో ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్



వై.వి.యు. పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : ఉద్యోగ ఉపాధికి భరోసా ఇచ్చేలా నైపుణ్య ఆధారిత సిలబస్ అమలు చేయాల్సి ఉందని ఆ దిశగా సిలబస్ రూప కల్పన జరగాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ స్పష్టం చేశారు. రెండు జిల్లాల డిగ్రీ కళాశాలల బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బిఓఎస్ చైర్మన్) లతో ఆయన తన ఛాంబర్ లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫలిత ఆధారిత విద్య (అవుకం బేస్డ్ ఎడ్యుకేషన్)ను అమలు చేయాల్సిందన్నారు. చదివిన చదువుకు తగిన జ్ఞానంతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. డిగ్రీ కోర్సులలో ప్రస్తుత సమాజ అవసరాలను తీర్చే నాణ్యమైన సిలబస్ తీసుకురావాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. సిలబస్ తో పాటు, ప్రశ్న పత్రాల రూపకల్పన, మూల్యాంకనంలో సరికొత్త మార్పులు అవసరమన్నారు. రాష్ట్రంలోనే వైవియు సిలబస్ బాగుందంటూ ఇతర విశ్వవిద్యాలయాలు అనుసరించేంద గొప్పగా ఉండాలని అందుకు బి ఓ ఎస్ చైర్మన్లు కృషి చేయాలని కోరారు. మార్పులు చేయకపోతే చదివిన చదువులు ఎవరికి ప్రయోజనం కావన్నారు.. ఈ సందర్భంగా బి ఓ ఎస్ చైర్మన్లు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె ఎస్ వి కృష్ణారావు, వివిధ డిగ్రీ సబ్జెక్టుల బిఓఎస్ చైర్మన్లు పాల్గొన్నారు.

# ఖాజీపేట సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)



చేశారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం స్లాబ్ లెవెల్‌లో ఉన్న కిచెన్ షెడ్ల నిర్మాణంలో అవసరమైన మార్పులు, చేర్పులు చేయాలని సూచించిన కలెక్టర్, ఆయా పాఠశాలల ప్రాంగణాల్లో కిచెన్ షెడ్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. భోజనం తయారీ, పంపిణీ సమయంలో విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్స్ నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, పీఆర్ ఎస్ఈ మద్దన్న, పీఆర్, ఎస్ఎస్ఏ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, ఖాజీపేట తహసిల్దార్ రమణమ్మ, ఎంపీడీవో వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్‌లో గుర్తు తెలియని వృద్ధురాలు అనారోగ్యం చేత మరణించగా, మరొకరు సంజీవ్ నగర్ లో పెద్దన్న అనే వృద్ధుడు అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో స్థానికులు ఫోన్ ద్వారా మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి మంగళవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్, కృపా అగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టీ వెంకటలక్ష్మమ్మ, సుమన్ బాబు, ప్రసన్న కుమార్, సాయి, కిరణ్ కుమార్ సురేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణుల సేవలో వై.వి.యూ. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు




వై.వి.యూ, పెండ్లిమర్రి మేజర్‌న్యూస్: వై.వీ.యూ.. ఎన్ఎస్ఎస్ యూనిట్-8, వాలంటీర్లు చింతకొమ్మదిన్నె మండలం కొప్పర్తిలో గ్రామీణుల సేవలో లీనమయ్యారు. ప్రత్యేక శిబిరం తొలి రోజు థీమ్ లో భాగంగా "స్వచ్ఛ భారత్"లో భాగంగా, రామాలయం ప్రాంగణాన్ని శుభ్ర పరిచారు. "ఓటరు అవగాహన" కార్యక్రమం కావడంతో, ఎన్.ఎన్.ఎస్ వాలంటీర్లు మెరుగైన సమాజాన్ని నిర్మించడానికి ఓటు ఆయుధం అనే నినాదాలతో ర్యాలీ చేశారు, ప్రతి ఇంటిని స్వయంగా సందర్శించి కొప్పర్తి లోని శివాజీ నగర్ లో ఓటు యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మొక్కలు నాటారు. కొప్పర్తి శివాజీ నగర్ లోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 'క్లీన్ అండ్ గ్రీన్' అని ప్రకటించి 25 మొక్కలను (రెడ్ శాండల్స్) నాటారు. మొక్కల వల్ల ప్రయోజనం గురించి ప్లకార్డులతో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రొఫెసర్ కె.ఎస్. వి. కృష్ణారావు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ స్వచ్ఛత గణాంకాలతో పాటు, పర్యావరణ పరిశుభ్రతను కూడా కాపాడుకోవాలన్నారు.

# అనారోగ్యంతో మరణించిన హెూమ్ గార్డు సతీమణికి నియామక పత్రం



కడప క్రైమ్,మేజర్‌న్యూస్ : ప్రొద్దుటూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎ.నాగభూషణం సతీమణి జె. వెంకటలక్ష్మమ్మకు కారుణ్య నియామకం క్రింద హెూమ్ గార్డు గా నియామక పత్రాన్ని జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అందచేశారు. ఈ సందర్భంగా ఎస్.పి కుటుంబ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్.ఐ ఎ. శ్రీశైల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 75 కోట్లతో అంగన్వాడీలకు సెల్ ఫోన్లు




బ్రహ్మంగారి మఠం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో 75 కోట్లతో అంగన్వాడీలకు ఫైవ్ జి సెల్ఫోన్ అందిస్తున్నామని ఎంపీడీవో రామచంద్ర రెడ్డి ఎంపీపీ వీరనారాయణరెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో సిడిపిఓ మరియు మండల పార్టీ అధ్యక్షుడు చేతులమీదుగా సెల్ ఫోన్ల పంపిణీ చేపట్టారు మండలంలో అంగన్వాడీలకు 53 సెల్ ఫోన్ అందిస్తున్నామని వాటి ద్వారా గర్భవతులు బాలింతలకు చిన్న పిల్లలకు ఆన్లైన్ చేసేందుకు అవకాశం ఉందన్నారు సొసైటీ అధ్యక్షుడు సాంబశివారెడ్డి నాయకులు పూజ, శివ, సర్పంచులు అంగన్వాడీలు పాల్గొన్నారు.

## మురారిచింతల గ్రామంలో

# పొలం పిలుస్తోంది

## మండల వ్యవసాయధికారి రమేష్




లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని మంగళవారం మురారి చింతల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ మండలంలో రబి సీజన్ 2025 లో సాగు చేసిన ప్రతి పంటను సంబంధించి పంట నమోదు చేసుకోవాలని రైతులకు మండల వ్యవసాయధికారి రమేష్ సూచించారు. అలాగే క్షేత్ర స్థాయిలో రైతులతో కలిసి పరిశీలించి పంట సాగు చేస్తున్నా ప్రతి రైతు కూడా రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేసుకోవాలని తెలిపారు.పంట నమోదు ఆధారంగానే రైతులకు పంటల భీమా, పంట నష్ట పరిహారం, వడ్డీ లేని పంట రుణాలు మొదలైన పథకాలకు అర్హులైవుతారని తెలియచేసారు. అలాగే పంట నమోదును సిబ్బంది సకాలంలో పూర్తి చేయాలని నమోదులో ఎలాంటి అవకతవకలు లేకుండా చేయాలనీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది షార్ఫుద్దీన్, రైతులు పాల్గొన్నారు.

## సిఐని కలిసిన వైఎస్ఆర్సిపి నాయకులు



ముద్దనూరు, మేజర్‌న్యూస్: ముద్దనూరు పోలీస్ స్టేషన్ సీఐగా ఇటీవల బాధ్యతలను స్వీకరించిన ముద్దనూరు సిఐ నాగేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసినట్లు ముద్దనూరు మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముద్దనూరు మండల వైఎస్సార్సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నట్లు వైయస్ఆర్సీపీ మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి వివరించారు.

## కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎటు పోయాయి

### వైసీపీ రాష్ట్ర రజక వర్కింగ్ ప్రెసిడెంట్ లోగిడి జయన్న




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కేవలం రజక ఆకాంక్ష పేరుతో రజక బిడ్డ ఫెడరేషన్ ఛైర్మన్ సావిత్రి కాలయాపన చేస్తూ కూటమి ప్రభుత్వం రజకులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా రజక ఆకాంక్ష సభల పేరుతో మభ్యపెట్టి మోసం చేస్తూ రజకుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు మాత్రం లేదు అలాగే గత 30 సంవత్సరాలుగా ఎన్టీఆర్ నుండి సీఎం చంద్రబాబు నాయుడు వరకు ఎస్సీ రిజర్వేషన్ అమలు విషయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా రాష్ట్ర రజకులను ప్రతి ఎన్నికల్లోనూ కేవలం ఓటు బ్యాంకుగానే ఇప్పటికీ వాడుతున్నారని వైసీపీ విభాగం రాష్ట్ర రజక వర్కింగ్ ప్రెసిడెంట్ రాయలసీమ జోన్ ఇంచార్జ్ లోగిడి జయన్న వాపోయారు, దాదాపు రెండేళ్లుగా కూటమి ప్రభుత్వ నేతల వైఖరి కేవలం సినిమా వలే పార్ట్ వన్ పార్ట్ టూ అనే విధంగా రాష్ట్ర రజక ఫెడరేషన్ ఛైర్మన్ సావిత్రి రజక ఆకాంక్ష సభల పేర్లతో రజకులను మరింతగా కాలయాపనతో జిల్లాల వారీగా సభలను ఏర్పాటు చేస్తూ మభ్యపెడుతున్నారని, వీరి రజక ఆకాంక్ష సభ కేవలం సినిమా స్క్రిప్ట్ వలే ఉందని రజక ఎస్సీ రిజర్వేషన్ అమలు,50 ఏళ్ళ పింఛను పథకం, ఇన్సూరెన్స్ వంటి సంక్షేమ పథకాలు ఎటు పోయాయని వీటిని అమలు చేసే సత్తా లేని మీ కూటమి నాయకులు ఎన్టీఆర్ జిల్లాలో జరిగిన రజక ఆకాంక్ష సభలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని దూషించడం తగదని, గతంలో నాడు నేడు పాఠశాలలో రజక పిల్లలకు నాణ్యతమైన విద్య అందించినందుకా?, రజక కుల వృత్తుల్లో అంటు వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వారిని ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఆదుకున్నందుకా?,ఇండ్లు లేని నిరుపేద రజకులకు ఇళ్ళు ఇచ్చినందుకా,? ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు పేద రజకులకు అందించినందుకా? మీరు పదే పదే విమర్శించడం పనికి రాని అబద్ధాలను మాపై రుద్దితే రాష్ట్ర ప్రజలు చూస్తూ ఊరుకోరని హితవు పలికారు. ఇందుకేనా మీకు పదవులు ఇచ్చింది,రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల్లో భాగస్వామిగా ఉన్న మీరు ఇకనైనా ఇచ్చిన హామీలు నెరవేర్చి రజక ఎస్సీ రిజర్వేషన్ అమలు విషయంలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం కేంద్రానికి తక్షణమే సిఫార్సు చేయాలి ఆ తర్వాతే మీరు రజక ఆకాంక్ష సభలను ఏర్పాటు చేయాలని లోగిడి జయన్న డిమాండ్ చేశారు.

## లోటుపాట్లు గుర్తింపునకు సామాజిక తనిఖీ-డ్వామా పిడి ఆదిశేషారెడ్డి




**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పథకంలో అవకతవకలు, లోటుపాట్లు గుర్తించేందుకే ప్రతి ఏడాది సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్నామని డ్వామా పీడీ ఆది శేషారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో 19వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు పి ఆర్ కు సంబంధించిన రూ.4.26 కోట్లతో జరిగిన వివిధ పనులు, ఉపాధి హామీ పనులకు సంబంధించి రూ.3 కోట్లతో జరిగిన వివిధ పనుల పై తనిఖీలు నిర్వహించారు. సభ్యులు నివేదికలను అధికారులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణయ్య, డివివో జుబేదా, పీఆర్ ఏఈ వినయ్ కుమార్, ఎస్ఆర్ పి మీరావల్లి, ఏపీఓ గంగ భవాని సామాజిక తనిఖీ బృందం, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఐదు సంవత్సరాలుగా అన్నదానం- మానవ సేవే మాధవ సేవ

**– తల్లిదండ్రుల పోషణ భారం అవుతున్న సమయంలో – ప్రతి మంగళవారము అన్నదాన కార్యక్రమం – చిరు వ్యాపారి రాముడు**

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** తల్లిదండ్రులు, పిల్లలకు భారం అనుకునే ఈరోజుల్లో సమాజ సేవే పరమావధిగా భావించి ఒక సాధారణ చిరు వ్యాపారం చేసుకునే చిన్న ముగివాళ్ళ రాముడు గత ఐదు సంవత్సరాలుగా నిరంతరాయంగా ప్రతి మంగళవారం 100 నుండి 150 మంది సాధువులకు సంగటిముద్ద అనే మహత్తర కార్యక్రమాన్ని దువ్వూరు పట్టణం నందు ప్రారంభించి ప్రతి మంగళవారం మధ్యాహ్నం పూట బిక్షాటన చేసే సాధువులకు, దివ్యాంగులకు, ఒక పూట కడుపు నింపడం అందరి ప్రశంసలు పొందుతున్నారు. ఈ ప్రయత్నం లో బాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయంమని పలువురు కోనియాడారు. మంగళవారం రోజు దాతల సహాయంతో 200 మంది సాధువులకు వస్త్రాలను పంపిణీ చేసి, పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వస్త్ర దానం పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ సలహాదారులు ఇరగం రెడ్డి తిరుపాల్ రెడ్డి, గుడిపాడు ఎంపీటీసీ సభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి , తుమ్మల శివ శంకర్ రెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, విశ్రాంత ఆర్ట్ మాస్టర్ వీరభద్రుడు, నల్లదిమ్ము రెడ్డి వెంకటేశ్వర రెడ్డి , గిరి ప్రణీత్ రెడ్డి,



టీచర్ లక్ష్మయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు వహాబ్ , సూర్యనారాయణ రెడ్డి , ముత్యాలపాడు కొండయ్య,సమావేశమునకు అధ్యక్షత వహించిన డి.ఎస్ జయరామ్ తదితరులు పాల్గొని నిత్యం అన్నదానం చేస్తున్న రాముడు ని అభినందించారు. రాముడు చేసే సేవలో మండలంలోని దాతలు ముందుకు రావాలని పలువురు సూచించారు.

# విద్యుత్ సమస్యలపై స్పందించండి - ఎంపీడీవో కే.ఉపేంద్ర రెడ్డి..

కాశినాయన, మేజర్‌న్యూస్: కాశి నాయన మండలంలోని విద్యుత్ సమస్యలపై విద్యుత్ శాఖ ఏఈ , మరియు వారి సిబ్బంది దృష్టి సారించాలని ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి తెలిపారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన అధ్యక్షత వహించి మండల అభివృద్ధిపై ఒక్కొక్క శాఖ నుండి ఒక్కొక్కరు మాట్లాడారు. ఇందులో భాగంగా విద్యుత్ శాఖ ఏ ఈ ఎస్. రవీంద్రనాథ్ వారి చేసిన అభివృద్ధిని సేవను గురించి మాట్లాడారు. ఈ విషయంపై సభలో సర్పంచులు ఎంపీటీసీలు అందరూ రైతులకు సకాలంలో కరెంటు ఇచ్చే విషయంలో ఎక్కడైనా వైరు తెగినప్పుడు లైన్ల కు కరెంటు రాకుండా ఎల్సి ఇవ్వమంటే ఇవ్వడం లేదు అంటున్నారు. అలాగే గ్రామపంచాయతీలో కొత్త ట్రాన్స్ఫారం బిగించేటప్పుడు స్థానిక సర్పంచ్ తెలియకుండా పోల్స్ మరియు ట్రాన్స్ఫార్మర్ ఎలా బిగిస్తారని సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. అదృష్టం అనంతరం రెవెన్యూ సమస్యలపై డిప్యూటీ తాసిల్దార్ జి రవిశంకర్ మాట్లాడుతూ, మండలం 92 శాతం రేషన్ కార్డ్ డిస్ట్రిబ్యూట్ చేశామన్నారు. అలాగే రీసర్వే 22 గ్రామాలలో చేపట్టామని అందులో తొమ్మిది గ్రామాలను పూర్తిచేసేమన్నారు. భూ సమస్యలపై ఆయన మాట్లాడుతూ డీకేటి భూములయితే 16వ కాలంలో విక్రయం, కొనుగోలు ,పసుపు కుంకుమ క్రింద అయితే వాటిని మార్చవచ్చని అన్నారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ వార్డెన్ హరికృష్ణ మాట్లాడుతూ బాలుర వసతి గృహమునందు 100 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి అరెంటెడ్ బాడుగ ఉండటం వలన నిద్ర పోయేటప్పుడు చదివేటప్పుడు చాలా కష్టంగా ఉందని ఆయన అన్నారు. పిల్లలకు సాంఘిక సంక్షేమ హాస్టల్ లేక చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. అనంతరం ఆర్డబ్ల్యూఎస్ ఏ. ఈ , ఓబయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ ద్వారా నీటి నీటి సంరక్షణలో భాగంగా 118 డైరెక్ట్ పంపింగ్ స్కీమ్స్, అలాగే 35 పీడబ్ల్యూఎస్, 12 ఓ హెచ్ ఆర్ ఎస్,8 ఎంపీ డబ్ల్యూ స్కీములు జరుగుతున్నాయన్నారు. ఇటీవల మండల పరిషత్ నుండి నాలుగు లక్షల రూపాయలు తో పనులు చేసేమన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా 20.97 లక్షల రూపాయలు ఎస్టిమేషన్ వేసి పంపించామన్నారు. అలాగే బాలయ్య పల్లె స్మశానానికి బోర్ వేసేందుకు అనుమతులు ఉన్నాయని ఆయన తెలిపారు. అనంతరం పిఆర్ ఏ.ఇ .బాల పుల్లయ్య మాట్లాడుతూ ఫేస్ టు కింద 15 వర్కులు 85 లక్షల 15 వేల రూపాయలతో శాంక్షన్ అయినట్లు తెలియజేశారు. జిల్లా పరిషత్ 56 లక్షల రూపాయలతో స్మార్ట్ కిచెన్ షెడ్ పనులను ప్రారంభించామని జనవరి చివరికి నాటికి పూర్తవుతాయని వారు అన్నారు. సచివాలయ బిల్లులపై సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు ఫైనల్



బిల్లులు రాలేదని తెలియజేశారు. అనంతరం వెటర్నరీ డాక్టర్ రామారావు మాట్లాడుతూ హరిత గోపాలం కింద పశుగ్రాసానికి ఎకరాకు58 వేల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. కొన్ని సంవత్సరాల నుండి పశువులకు ఆసుపత్రులలో మందులు లేవని తెలిపారు. 58 వేల రూపాయలు ఇస్తామన్నారు. ఉపాధి హామీ పథకం ఏ పీ ఓ, జయ రాములు మాట్లాడుతూ, మండలంలో పారిశుద్ధ్యన్ని దృష్టిలో ఉంచుకొని 197 సో పిట్లు కుట్టించుకునేందుకు అనుమతులు మంజూరయ్యాయి అయితే వాటిలో 20 మాత్రమే పూర్తయ్యాయన్నారు. బాలాయపల్లి గ్రామంలో పారిశుద్ధ్యం విషయంలో ఎస్సీ కాలనీలో ప్రజలకు అవగాహన ఎంతో అవసరమని ఎంపీడీవో, ఉపమం డలాధ్యక్షుడు ,డిప్యూటీ తాసిల్దార్ అందరూ తెలిపారు అవసరమైతే స్పెషల్ డ్రైవ్ అక్కడ ఒకరోజు చేద్దామన్నారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ మండలంలో 45 అంగన్వాడి సెంటర్లు ఉన్నవి.18 సెంటలకు కాంపౌండ్ వాల్ అవసరమైనది. పీఎం ఈ వై పథకం హెల్త్ డిపార్ట్మెంట్ వారు చేసేవారు. దీనిని ఐసిడిఎస్ ప్రోగ్రాం కు లింక్ చేశారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి షఫీ మాట్లాడుతూ కాశినాయన మండలంలో 38 ప్రాథమిక పాఠశాలలో 9 హైస్కూలు 26 మంది విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటూ ఉన్నారు వీరందరికీ ఒక చోట నుండి అందించాలని కొత్తగా స్మార్ట్ కిచెన్ ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ఉదయం, సాయంత్రం విద్యార్థులను మానిటరింగ్ ఉపాధ్యాయులు చేస్తూ ఉంటారన్నారు. ప్రాథమిక పాఠశాలలో 75 రోజుల యాక్షన్ ప్లానింగ్ లో భాగంగా 75 రోజులు పి ఎల్ ఎం ప్లానింగ్ ద్వారా విద్యార్థులకు అంటే చదవటం ,రాయటం , ఎంతో సులభతరంగా ఉంటుందని వారు తెలిపారు అలాగే వరి కుంట్ల హెచ్ డబ్ల్యు టీచర్ లేరు. ఉపాధ్యాయుని స్థలాలకు డిప్యూటేషన్ తరఫున ఎక్కువగా ఉన్న ఉపాధ్యాయుడి ను అక్కడికి పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ రకాల శాఖల అధికారులు పాల్గొని మండల సమావేశాన్ని పూర్తి చేశారు.

## ఘనంగా చిన్నారి దేవర్షి రెడ్డి పుట్టిన రోజు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** తెలుగు దేశం పార్టీ జిల్లా కార్యదర్శి జయ రామిరెడ్డి మనవరాలు చిన్నారి దేవర్షి రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం నివాస గృహంలో కేక్ కట్ చేసి వేడుకలు చేపట్టారు. అనంతరం దేవర్షి రెడ్డికి పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివకృష్ణారెడ్డి, ఎన్.సుదర్శన్, శ్రీకాంత్ రెడ్డి, మాధవరెడ్డి, ఆదిత్యరెడ్డి, జయ శంకర్ రెడ్డి, హరికుమార్ రెడ్డి, వెంకటేష్, అశోక్, సురేష్, గంగాధర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటుకుల పాడు గ్రామంలో ఉన్న శివాలయం ట్రస్ట్ భూములను వెంటనే ఆన్‌లైన్ చేయాలి



కాశినాయన, మేజర్‌న్యూస్ : కాశినాయన మండలంలోని ఇటుకులపాడు గ్రామంలో బ్యాంకు ప్రక్కన ఉన్న 14 ఎకరాల శివాలయం ట్రస్ట్ భూములను వెంటనే ఆన్‌లైన్ చేయాలని, ఇటుకలపాడు గ్రామస్తులు రెవెన్యూ డిప్యూటీ తాసిల్దార్ వద్దకు వచ్చి వారి సమస్యలను తెలియపరిచారు. అందుకు వారు స్పందిస్తూ, రెవెన్యూ కాలం 16 ప్రకారం అయితే చుక్కల భూములుగా ఉన్న వాటిని , ట్రస్ట్ పేరు ద్వారా ఆన్లైన్ చేయవచ్చని అన్నారు.

## మహిళల ఉనికిపై దాడే ! తీవ్రంగా ఖండన

### వైసిపి యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు రహంతుల్లా



**వేంపల్లె మేజర్‌న్యూస్:** బీహార్ సిఎం నితిష్ కుమార్ చర్య మహిళల ఉనికిపై దాడే! అని వైసిపి యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు పఠాన్ రహంతుల్లా తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఓ మహిళ వైద్యురాలి హిజాబ్ ని తొలగించిన విషయంపై బీహార్ సిఎం నితిష్, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్నా ఎవరైనా, ఏ పార్టీ వారైన సంయమనం, బాధ్యతతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. నితిష్ చర్య యావత్ ముస్లిం సమాజాన్ని కించపరిచినట్లే అని మండిపడ్డారు. అలాగే ఇది మహిళల గౌరవం, వ్యక్తిగత స్వేచ్ఛ, ఉనికిపై దాడిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఖదీరుల్లా, బాబావలి, రఫీ, షామీర్, షాకీర్, రహంతుల్లా, అబ్దుల్లా, హుస్సేన్, వాహిద్, బాంబే అబ్దుల్లా, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాల్లో ప్లాస్టిక్ బకెట్ తొలగించాలి

### - తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత




**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రభుత్వ రేషన్ దుకాణాల్లో ప్లాస్టిక్ బకెట్ ని తొలగించాలని ఆమ్‌ఆద్మీపార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా, సహాయ కన్వీనర్ దాదాపీర్ లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ లబ్ధిదారునికి పంపిణీ చేసే రేషన్ సరఫరాలో మోసాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, ఆ మేరకు బియ్యం తూకం వేసే సందర్భంలో ఉపయోగించే ప్లాస్టిక్ బకెట్ ని తొలగించాలని విన్నవించారు. ఈ విషయంపై గతంలో అనేక సార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు లేవని, ఇప్పటికైనా వీటిపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని తహసీల్దార్ ని కోరారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ హరినాథ్ రెడ్డి తప్పకుండా చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారన్నారు. ప్రజలు కూడా దీనిపై సహకరించాలని, ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆప్ నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆప్ సభ్యులు పీరుబాషా, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## గోల్ షాట్ బాల్ పోటీల్లో వేంపల్లె బాలుర జట్టు టాప్




**వేంపల్లె మేజర్‌న్యూస్:** అంతర్ జిల్లాల సబ్ జూనియర్ గోల్ షాట్ బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల జట్టు టాప్ లో నిలిచింది. డిసెంబర్ 20 నుంచి 22 తేదీల్లో అనంతపురం జిల్లాలోని గుంతకల్ మాంటిస్సోరి హైస్కూల్ లో జరిగిన ఈ పోటీల్లో వేంపల్లె జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల జట్టు రాష్ట్రస్థాయి విజేతగా నిలిచి కప్పు కైవసం చేసుకుంది. దీంతో ఆ పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు రెడ్డి అభినందించారు. ఈ పోటీల్లో చక్కని ప్రతిభ కనబరిచి 9వ తరగతి చదువుతున్న గణేష్, గోపీనాథ్ రెడ్డి, గురుచరణ్ లు జాతీయ స్థాయి జట్టుకు ఎంపిక కావడంపై హెచ్ఎం హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఆ జట్టును విజేతగా నిలిచేందుకు, సాధన చేయించిన ఫిజికల్ డైరెక్టర్ పట్ల కొనియాడారు. అంతేకాకుండా జిల్లా సైన్స్ ఫెయిర్ లో కూడా జిల్లాలో ప్రథమ బహుమతి సాధించడంపై హర్షణీయమని, ఫిజికల్ డైరెక్టర్లు నిశాల్ అబ్రహం, ప్రమీల కుమారి పట్ల అభినందించారు. మరిన్ని విజయాలు సొంతం చేసుకుని పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

## పివి గొప్ప పరిపాలనాదక్షుడు, ఆర్థిక మాంత్రికుడు

### పివి చిత్రపటానికి ఘన నివాళులు

**వేంపల్లె మేజర్ న్యూస్:** స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ప్రధాని పివి నరసింహారావు గొప్ప పరిపాలనాదక్షుడు, ఆర్థిక మాంత్రికుడని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి కొనియాడారు. అలాగే భారతరత్న, మాజీప్రధాని చరణ్ సింగ్ అసలు సిసలు రైతు నాయకుడని తులసిరెడ్డి అన్నారు. మంగళవారం పివి 21వ వర్ధంతి, చరణ్ సింగ్ 123వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. వీరి చిత్రపటాలకు పూలమాలతో నివాళులర్పించారు. తులసిరెడ్డి మాట్లాడుతూ పివి బహుముఖ ప్రజ్ఞాశాలి, బహుభాషా కోవిదుడు, సాహితీ కృషీవలుడు, రచయిత అన్నారు. అంతేకాకుండా చరణ్ సింగ్, రైతు నాయకుడని, భారత ప్రభుత్వం ఆయన జయంతిని జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉందన్నారు. ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. రైతులు రుణగ్రస్తులై అప్పులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు దినోత్సవం




సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల గురించి ఆలోచించాలని కోరారు. గడిచిన 17 ఏళ్ల నుంచి రైతు రుణమాఫీ చేయలేదని, రైతుల రుణమాఫీ పథకాన్ని ప్రకటించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, రామాంజిరెడ్డి, అమర్, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, వేమయ్య, రాజా, నాగరాజు, రమణ పాల్గొన్నారు.

## ఏ.బీ.వీ.పీ. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా యోగివేమన యూనివర్సిటీ విద్యార్థులు

**వై వి.యు.. పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో ఈ నెల 19,20,21 తేదీలలో రాష్ట్ర మహాసభలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా యోగివేమన యూనివర్సిటీ విద్యార్థులను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా దేవగుడి మల్లికార్జున, సుభాష్ లను ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగివేమన యూనివర్సిటీ వైస్చాన్ ఆర్కిటెక్చర్ మరియు ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. రానున్న రోజుల్లో యూనివర్సిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యల కోసం పోరాటం చేస్తామని మా పై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన రాష్ట్ర శాఖ, జిల్లా శాఖలకు విభాగ కన్వీనర్ కోడూరు మల్లికార్జున గారికి ధన్యవాదములు తెలుపుతున్నామని. నూతన బాధ్యతలు రావడంతో నగరంలోని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవన్ కుమార్, యూనివర్సిటీ ఉపాధ్యక్షులు చింతకుంట షరీఫ్, రమేష్, ప్రభాస్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.





## హిందూ సమ్మేళన కార్యక్రమానికి తరలిరావాలని పిలుపు

### పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి -హిందూ సమ్మేళనం నిర్వాహక సమితి

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణంలో నిర్వహించనున్న హిందూ సమ్మేళన కార్యక్రమాన్నికి పెద్ద ఎత్తున హిందూ బంధువులు తరలిరావాలని హిందూ సమ్మేళనం నిర్వహక సమితి ఎర్రగుంట్ల కోరుతూ కరపత్రాల ద్వారా ఆహ్వానించారు. సోమవారం పట్టణంలో హిందూ బంధువులు కుటుంబ సమేతంగా సాంప్రదాయ దుస్తుల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాల తో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సాంప్రదాయాలను ఆలయాలను సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందని సనాతన ధర్మం గొప్పదనం భవిష్యత్ తరాలకు తెలియాలంటే ప్రతి హిందువు కులాలకు వర్గాలకు వర్గాలకు అతీతంగా ఇటువంటి హిందూ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీశ్రీశ్రీ ఆచార్య అభినవ శంకరానంద స్వామీజీ , ముఖ్య వక్త శ్రీనివాస్ రెడ్డి లు రానున్నట్లు తెలిపారు. ఈనెల 28వ తేదీన ఆదివారం స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో



ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం (అమ్మవారి శాల) లో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళనం నిర్వాహక సమితి సభ్యులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ టీచర్ తొడిమె నాగిరెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా దివ్యాంగులకు దుస్తులు పంపిణీ


**పులివెందుల మేజర్‌న్యూస్:** క్రమశిక్షణ, సమయపాలన, వృత్తిపట్ల నిబద్ధత, అంకితభావం, సేవాతత్వం, మహోన్నత వ్యక్తిత్వంగల ఉత్తమ ఉపాధ్యాయుడిగా ముసల్ రెడ్డిపల్లె, కసునూరు గ్రామాలలో 30 ఏళ్లకు పైగా సుదీర్ఘ కాలం విశిష్ట సేవలందించి, ఎందరో విద్యార్థుల జీవితాలకు పూలబాటలు వేసిన దార్శనికుడు తొడిమె నాగిరెడ్డి జీవితం నేటితరాలకు ఆదర్శమని, ఆయన స్ఫూర్తితో నేటియువత అభ్యుదయ భావాలను పెంపొందించుకోవాలని పులివెందుల వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ముసల్ రెడ్డిపల్లెకు చెందిన దివంగత విశ్రాంత ఉపాధ్యాయులు తొడిమె నాగిరెడ్డి 14వ వర్ధంతిని పురస్కరించుకొని, వారికుటుంబసభ్యుల ఆధ్వర్యంలో పట్టణంలోని ముద్దనూరురోడ్డులోగల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒకకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏడి. ప్రభాకర్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి అర్పించారు. ఆయనపవిత్రఆత్మకు శాంతిచేకూరాలని అందరూ రెండునిమిషాలు మౌనంపాటించారు. అనంతరం నాగిరెడ్డి కుటుంబసభ్యులు సమకూర్చిన దుస్తులను 30 మంది దివ్యాంగులకు పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగులు ఏడి. ప్రభాకర రెడ్డిని



దృశ్యాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా తమటం చంద్రఓబులరెడ్డి కామసముద్రం గ్రామంలోని మారెమ్మ గుడికి 5116 రూపాయలు విరాళంగా అందించారు. తదనంతరం దివ్యాంగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి నాగభూషణ్ రెడ్డి, వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, చంద్రఓబులరెడ్డి, వైయస్ జగన్ కార్యాలయ కోఆర్డినేటర్ తొడిమె రఘునాథరెడ్డి, నాగిరెడ్డి కుటుంబసభ్యులు శ్రీదేవి, వాణి, భార్గవ్ రెడ్డి, శశిధర్ రెడ్డి, మల్లికార్జునరెడ్డి, భాగ్యమ్మ, జయరామిరెడ్డి, సుబ్బారెడ్డి, రాజా, రాము, శంకరయ్య, పుల్లయ్య, భాస్కర్, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని,రాబోయే రోజుల్లో అన్ని వర్గాలను అభివృద్ధి పరచడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ లో ముందుకెళ్తామని పులివెందుల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోనాల ఖాదర్, పులివెందుల మండల అధ్యక్షుడు మొయిళ్ల శివ కళ్యాణ్ రెడ్డి ,పులివెందుల పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు విజయ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పులివెందులలో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా, అభివృద్ధి అంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, ప్రజాపాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ఆశయమని అన్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ ఉపాధ్యక్షుడు చంద్ర బాబు , రాయపాటి



రాజా, డివి నాగరాజు , శివ శంకర్, రఫీ ,తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
24 డిసెంబర్ 2025

# భవితలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**- కేక్ కట్ చేసి దివ్యాంగుల చిన్నారులకు పంపిణీ**



వేంపల్లె మేజర్‌న్యూస్: స్థానిక భవిత దివ్యాంగుల కేంద్రంలో క్రిస్మస్ ముందస్తు వేడుకలు నిర్వహించారు. మంగళవారం ఎంఇఓ-2 స్టాలిన్ ఐజాక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి దివ్యాంగ చిన్నారులకు పంపిణీ చేశారు. ఎంఇఓ-2 మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా అన్ని పండుగలను సాంప్రదాయాల్లో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాఠశాల హెచ్ఎం ఆంజనేయులు, ఉపాధ్యాయులు సులోచన, విశ్రాంత ఉపాధ్యాయుడు వెంకట్రామిరెడ్డి, ఐఇఆర్పీలు యశోద, సుజాత, ఫిజియోథెరపిస్ట్ డా.ఆనంద్, సిఆర్పీలు కళ్యాణి, సిబ్బంది సూర్య కుమారి, అబ్దుల్ ఖాదర్, కవిత, మాధవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణం, మొక్కల పెంపకంపై అవగాహన




**వేంపల్లె మేజర్‌న్యూస్:** పర్యావరణం, పచ్చదనం, పరిశుభ్రత, మొక్కల పెంపకంపై విధ్యార్థులకు అవగాహన కల్పించారు. మంగళవారం ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ 1,13 విభాగాల ఆధ్వర్యంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం వద్ద ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రత చేశారు. అలాగే ఆ ప్రాంతంలో మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం విధ్యార్థులకు వీటి పట్ల అవగాహన కల్పించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ధనుంజయ్, రమేష్ కైలాస్, వెంకటేష్, శరవణ్, విద్యా వాలంటీర్లు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి**




కమలాపురం మేజర్‌న్యూస్ : మండల పరిధిలోనిఎర్రగుడిపాడు మరియు పందిళ్ళపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి మాట్లాడుతూ ప్రతి రైతు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని రైతులకు తెలిపారు. అధిక దిగుబడి నిచ్చే మేలైన రకాలను ఎంపిక చేసుకోవాలని తద్వారా మంచి దిగుబడిని సాధించవచ్చు అని రైతులకి తెలిపారు. ప్రస్తుతం శనగ పంట పూతదశ ఆరంభంలో ఉందని రైతులు శనగపచ్చ పురుగు లేదా లద్దె పురుగు లక్షణాలను పొలాలలో గమనించినట్లయితే ఇమిడా క్లోక్రిడ్ లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ వీటితోపాటు 13.0.45 మైక్రో న్యూట్రియెంట్ను పిచికారీ చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు నిహారిక జమాల్బి మరియు రైతులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులకు కేటాయించే పనులలో సమన్వయము ఉండాలి

**యునైటెడ్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేశ్వర రెడ్డి**

కలసపాడు మేజర్‌న్యూస్ : గ్రామ సచివాలయలలో పనిచేస్తున్న సచివాలయ సిబ్బంది చాలా మంది ఉన్నత విద్యార్హత గలవారని, మండల అధికారులు సచివాలయ ఉద్యోగుల పట్ల వివక్ష చూపడం సరికాదని యునైటెడ్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్టేటి సిద్దేశ్వర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కలసపాడు డిప్యూటీ ఎంపీడీఓ మురళి మోహన్ కు సచివాలయ ఉద్యోగులు కలిసి వినతి పత్రం అందసేశారు .ఈ సందర్బంగా సిద్దేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. సచివాలయ సిబ్బంది వివిధ రకాల సర్వేలు, బి ల్వో విధులు మరియు డిపార్ట్మెంట్ విధులతో మానసిక ఒత్తిడి గురి అవుతున్నారని,ఉద్యోగులకు విధుల కేటాయింపు లో సమన్వయము ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సెలవు దినాలలో, పండుగ రోజులలో వీలైనంత వరకు సమావేశాలు లేకుండా చూడాలని కోరుకుంటున్నామన్నారు.మండలం లోని కొన్ని సచివాలయం లలో ఉద్యోగుల కనీస అవసరాలు అయిన పారిశుద్యం మరియు త్రాగునీరు లభించడం లేదని,ఈ విషయం పై చర్యలు తీసుకోవాలని తెలియసేశారు.సచివాలయ



ఉద్యోగుల శాలరీ బిల్లులు సరైన సమయంలో సమర్పించేలా, సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో మండల సచివాలయ ఉద్యోగులు రాజేష్, యశ్వంత్ సాయి, ప్రసాద్,నరసింహ, త్రివేణి,లక్ష్మి దేవి,ప్రవీణ్ కుమార్,శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు

# కె.వి.కె.లో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె: కృషి విజ్ఞాన కేంద్రం (కె.వి.కె.), ఊటుకూరు నందు జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డా. కె. అంకయ్య కుమార్ మాట్లాడుతూ రైతులే దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతలు, శాస్త్రీయ సాగు పద్ధతులు అవలంబించడం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. దేశానికి జీవనాధారమైన రైతులు 'అన్నదాతలుగా' పూజలందుకుంటారని, వారి అవిశ్రాంత శ్రమ దేశానికి అన్నం పెడుతుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నిలబెడుతుందని అన్నారు. డిసెంబర్ 23న జరుపుకునే జాతీయ రైతు దినోత్సవం భారతదేశ ఐదవ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ జయంతిని పురస్కరించుకుని జరుపుకుంటామని వివరించారు. రైతుల అచంచలమైన అంకితభావాన్ని గౌరవించేందుకు, దేశ ప్రగతిలో వారి కీలక పాత్రను గుర్తించేందుకు ఈ రోజు ఒక ముఖ్యమైన సందర్భమని అన్నారు. అలాగే భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ "ఉపాధి మరియు జీవనోపాధి హామీ పథకం (జీ రామ్ జీ)" ఆవశ్యకతను క్షుణంగా వివరించారు. డా. వై.ఎన్. కృష్ణప్రియ, సమన్వయకర్త, ఏరువాక కేంద్రం, ఊటుకూరు మాట్లాడుతూ జాతీయ రైతు దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. తమ కేంద్రం ద్వారా రైతులకు అందిస్తున్న విస్తరణ సేవలపై అవగాహన కల్పించారు. డా. విజయలక్ష్మి, ఆత్మ పథక సంచాలకులు మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, ప్రధాన మంత్రి



కిసాన్ మాన్ ధన్ యోజన వంటి పథకాల ప్రయోజనాలను రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఎం. నాగరాజ, సహాయ వ్యవసాయ సంచాలకులు, భూసార పరీక్ష కేంద్రం, ఊటుకూరు మాట్లాడుతూ మట్టిపరీక్షలు చేయించుకొని భూసార పరీక్షల ఆధారంగా సమతుల్యమైన ఎరువులు వినియోగించాలని, పచ్చిరొట్ట ఎరువులు, జీవన ఎరువులు ఉపయోగించి భూమి, నీరు, వాతావరణాన్ని కాపాడాలని తెలిపారు. ఎస్. ప్రవీణ్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్, ప్రకృతి వ్యవసాయ విభాగం మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు ఖర్చులు తగ్గి, భూసారం పెరుగుతుందని, దీర్ఘకాలికంగా ఇది రైతులకు లాభదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా. వి. శిల్పకళ, డా. టి. మహేష్ బాబు, డా. వి. సురేష్ కుమార్ రెడ్డి, పద్మజ, సహాయ వ్యవసాయ సంచాలకులు, జిల్లా వనరుల కేంద్రం, కడప, పద్మావతి (ఆత్మ పథక ఉప సంచాలకులు)తో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఖాదరాబాద్ ఉర్దూ స్కూల్ తరగతి గదుల సమస్య పరిష్కరించాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఖాదరబాద్ గ్రామ ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాల ఖాదరాబాద్ ఉర్దూ స్కూల్ తరగతి గదుల సమస్య పరిష్కరించాలని మూమెంట్ పర్ పీస్ అండ్ జస్టిస్ రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పాఠశాలకు చేరుకుని ఈ విషయమై మాట్లాడుతూ ఖాదరబాద్ గ్రామ ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలో డసుమారు 120 మంది ఒకటి నుండి 8 తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్నారని, ఇక్కడ రెండు తరగతి గదులు మాత్రమే ఉన్నాయని వివరించారు. ఒక తరగతి గదిలో ఇద్దరు టీచర్లు బోధిస్తున్నారని, విద్యార్థులకు చదువు చెప్పడానికి వినడానికి విద్యార్థులకు అసౌకర్యంగా ఉందని తెలిపారు. కావున జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, సంబంధిత మండల విద్యాశాఖ అధికారి స్పందించి ప్రక్కనే ఉన్న తరగతి గది నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిజే పట్టణ అధ్యక్షులు హుస్సేన్ భాష, కార్యదర్శి రఫిక్, ఎంపీజే సభ్యులు ఎస్పీ ముక్తియర్, సాబీర్, ఫరాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా హిందువుల భద్రతకు చర్యలు తీసుకోవాలి

**కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష**



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రపంచవ్యాప్తంగా హిందువుల భద్రతకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష డిమాండ్ చేశారు. ఈ విషయమై మంగళవారం ఆయన మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం బంగ్లాదేశ్‌లో హిందూ సోదరులపై అతి దారుణమైన, కిరాతకమైన దాడులు జరిగాయని, నడిరోడ్డుపై చితకబాది హత్య చేయడం అత్యంత బాధాకరమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఏ దేశంలో ఉన్నా హిందువులు సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని, ముఖ్యంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. బంగ్లాదేశ్‌లో జరిగిన ఈ ఘటనపై ఇప్పటివరకు ప్రధాని గానీ, కేంద్ర మంత్రులు గానీ స్పందించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ఒకవైపు రాజకీయ ప్రయోజనాల కోసం ఇతర దేశాలకు ప్రత్యేక ప్యాకేజీలు, వసతులు కల్పిస్తున్న కేంద్ర ప్రభుత్వం, మరోవైపు హిందువులపై జరుగుతున్న దాడుల విషయంలో మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తోందని ఆరోపించారు. దేశంలో మైనారిటీలపై జరిగే ఘటనలపై మౌనం వహిస్తూ, విదేశాల్లో హిందువులపై జరుగుతున్న హింసపై కూడా ఎందుకు మౌనం వహిస్తోందని ప్రశ్నించారు. ప్రజలు దీని గురించి ఆలోచించాలని గమనించాలని కోరారు. బాంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు జరుగుతున్నప్పటికీ, ఆ దేశ రాజకీయ నాయకులకు భారత్‌లో భద్రత కల్పించడం రాచమర్యాదలు చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. హిందువుల రక్తం కారుతున్నప్పుడు స్పందించని కేంద్ర ప్రభుత్వం, రాజకీయ, దౌత్య ప్రయోజనాల కోసం మాత్రం అదే దేశాల నేతలకు గౌరవాలు కల్పించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని దేశాలతో చర్చలు జరిపి, హిందువులు, భారతీయులు మాత్రమే కాకుండా ఏ మతానికి చెందిన వారైనా సురక్షితంగా జీవించేలా చర్యలు తీసుకోవాలని ప్రధాని మోడీకి ఆయన విజ్ఞప్తి చేశారు. బంగ్లాదేశ్‌లోనే కాకుండా ప్రపంచంలోని ఏ దేశంలోనైనా హిందువులకు ఇబ్బందులు కలగకుండా కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

## రైతే దేశానికి వెన్నెముక.. ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ర్యాలీ

### - ఘనంగా జాతీయ రైతు దినోత్సవం




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** రైతే దేశానికి వెన్నెముక, రైతు లేనిదే రాజ్యం లేదని, రైతు సంతోషంగా ఉంటేనే దేశం సంతోషంగా ఉంటుందని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. మంగళవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ చేపట్టారు. రైతు లేనిదే మనిషి మనుగడ లేదని, అన్నదాత సుఖీభవ, అన్నదాత ప్రాణదాత అని నినాదాలు చేశారు. అలాగే రైతులకు ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను, వీటి ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. సేంద్రీయ ఎరువులతో పంటల సాగు వల్ల ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ 6,8 విభాగాల అధికారులు కోనప్ప, సత్యనంద, గ్రంథాలయ సహాయకుడు అనిల్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## లయోలాలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు : ప్రిన్సిపాల్ ఫాదర్ జోజి రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఫాదర్ జోజి రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ వన చిన్నప్ప, యన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్లు శ్రీమతి కళ్యాణి రెడ్డి, వెళవలి సుధీర్ ఆధ్వర్యం లో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫాదర్ రాజేష్, ఫాదర్ బాల ముఖ్య అతిథిగా హాజరయ్యి కళాశాల విద్యార్థులతో కలిసి ఈ వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం క్రిస్మస్ యొక్క గొప్పతనాన్ని, ప్రాముఖ్యతను వివరించి మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని కళాశాల సిబ్బంది, విద్యార్థులతో కలసి శుభాకాంక్షలు తెలుపుతూ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## శ్రీ మహర్షి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ మహర్షి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా స్కూల్ కరస్పాండెంట్ మోహన్, భాస్కర్, హెచ్‌ఎం బాల ఓబయ్య మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ముఖ్యంగా క్రిస్మస్ వేడుకలు ఎందుకు జరుపుకుంటారనే సందేశాన్ని విద్యార్థులకు తెలిపారు. మరీ ముఖ్యంగా ఆకర్షణీయంగా శాంతా క్లాస్ గెటప్ లో ఈశ్వర్ రెడ్డి పిల్లల్ని అలరించారు. అంతే కాకుండా పాఠశాలలో పశువులపాక తయారు చేసి పిల్లలకి ఎంతో ఆహ్లాదాన్ని ఆకర్షణతో తయారు చేశారు. మరియు క్రిస్మస్ కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంచడం అంతేకాకుండా స్వీట్ బాక్సులు ఉపాధ్యాయులకు ఇవ్వడం జరిగింది

## ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న బాలాంజనేయరెడ్డి, శివశంకర్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కొత్తపల్లి శ్రీ చైతన్య ఇంగ్లీషు మీడియం పాఠశాల (సిబిఎస్ బ్రాంచ్) లో జాతీయ రైతు దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతులు ఎర్రగుంట్ల నుండి బాలాంజనేయరెడ్డి మైదుకూరు నుండి శివ శంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు బాలాంజనేయరెడ్డి మాట్లాడుతూ రైతు దినోత్సవాన్ని గౌరవిస్తూ పాఠశాలలోని విద్యార్థులు రైతుల వేషధారణతో, సాంస్కృతిక కార్యక్రమాలతో రైతు తాను పడుతున్న కష్ట నష్టాల గురించి చక్కగా వివరించారు. తదుపరి గౌరవ అతిథులు రైతుల గురించి విలువైన సమాచారాన్ని తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏ.జి.యం. నాగిరెడ్డి తో పాటు ప్రిన్సిపాల్ తమాలి పొద్దార్, డీన్ నవీన్ కుమార్, ఇన్చార్జ్ స్రవంతి, ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో పనులు పూర్తి చేయాలి

### స్మార్ట్ కిచెన్ షెడ్డు పరిశీలన



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** స్మార్ట్ కిచెన్ షెడ్ భవన నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ డిఇ లక్ష్మీనారాయణ రెడ్డి సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు మంగళవారం మండల కేంద్రమైన రాజుపాళెం జడ్పీ హైస్కూల్ ఆవరణంలో నిర్మాణ అవుతున్న స్మార్ట్ కిచెన్ షెడ్ భవనాన్ని పరిశీలించారు డి ఎం ఎఫ్ నిధులురూ38 లక్షలతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నట్లు డిఇ తెలిపారు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం డిసెంబర్ నెల ఆకిరి లోపల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు ఇప్పటికే స్మార్ట్ కిచెన్ షెడ్ భవన నిర్మాణం పనులు పూర్తి అయ్యాయని గోడల పూతల పనులు ప్లంబింగ్ వాటర్ సప్లై ఎలక్ట్రికల్ పనులను పూర్తి చేయాల్సి ఉందన్నారు ఈ పరిశీలన కార్యక్రమంలో మండల ఏఈ ప్రకాష్ రెడ్డి సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ సువర్ణ పాల్గొన్నారు

## రీ సర్వే గురించి రైతులకు అవగాహన



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలం లోనీ వెలిదండ్ల మరియు లింగాల గ్రామాల్లో రీ సర్వే గురించి రైతులకు అవగాహన కల్పించిన రెవెన్యూ అధికారులు, డిప్యూటీ తాసిల్దార్ నరేంద్ర మాట్లాడుతూ జనవరి 2 వ తేదీ నుండి లింగాల మండలం లోని ఏడు రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే మొదలవుతుందని ఈ సర్వేల్లో సాగులో ఉన్న వారి హద్దులు చూపించడం జరుగుతుందన్నారు. ఈ రీ సర్వే చేసే నాలుగు రోజులు ముందు సర్వే చేసే రైతులకు నోటీసులు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు వారి ఆధార్ కార్డు, పట్టాదారు పాసుబుక్ జిరాక్స్, రెండు ఫోటోలు, అకౌంట్ నెంబర్ ను రీ సర్వే అధికారులకు అందజేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ రమణా రెడ్డి, లింగాల సొసైటీ చైర్మన్ నవీన్ కుమార్ రెడ్డి, ఆర్ఐ గంగాధర, మండల సర్వేయర్ పార్వతమ్మ, విఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

## నేడు విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ర్యాలీ



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులకు నిరసనగా ర్యాలీ నిర్వహిస్తున్నామని ప్రొద్దుటూరు విశ్వ హిందూ పరిషత్ కమిటి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. బంగ్లాదేశ్ లో చంద్ర దాస్ దీపు అనే అమాయకుడైన హిందువుని వందల మంది జిహాదీ మూకలు అతని ఇంటి పైన దాడి చేసి కొట్టి, సజీవ దహనం చేశారని, ఇలా ప్రస్తుతం వందల మంది హిందువులపై జరుగుతూ ఉన్నాయి. ఆ దాడులను ఖండిస్తూ, ఆ దాడులకు నిరసనగా ఈ ర్యాలీ విశ్వ హిందూ పరిషత్ కార్యాలయం (శ్రీకృష్ణ గీతాశ్రమం ) వద్ద ఉన్న నుండి శివాలయం కూడలి వరకు ర్యాలీ నిర్వహిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ప్రతీ హిందువు పాల్గొనడం ద్వారా బంగ్లాదేశ్ హిందువుల హక్కుల పరిరక్షణకు , అన్ని హిందూ సంఘాలు కలిసి మన నిరసన గళం వినిపిద్దామని పిలుపునిచ్చారు.

## యువ రైతుకు సన్మానం



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నిడిజీవ్వి గ్రామానికి చెందిన యువరైతు బాలాంజనేయరెడ్డిని ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. సోమవారం జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని ప్రొద్దుటూరులో ఓ ప్రైవేట్ పాఠశాలలో రైతు దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువరైతు బాలాంజనేయరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువ రైతు బాలాంజనేయ రెడ్డి మాట్లాడుతు రైతులు దేశానికి వెన్నెముక లాంటి వాళ్ళని అన్నారు.అన్నదాత సుభిక్షంగా ఉంటేనే దేశం సౌభాగ్యంగా ఉంటుందని అలాంటి వ్యవసాయ రంగంపై నేటి యువతరం అవగాహన ఉండాలని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో రైతులు పట్ల గౌరవం వ్యవసాయం పట్ల అవగాహన పెంచుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం నాగిరెడ్డి, ప్రిన్సిపాల్ పొద్దార్ డిఎన్ నవీన్ కుమార్, ఇన్చార్జి స్రవంతి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

### కాశినాయన మండల అభివృద్ధి అధికారి కె. ఉపేంద్ర రెడ్డి



**కాశినాయన మేజర్‌న్యూస్ :** కాశినాయన మండలంలో ఉన్న గ్రామాలలో రానున్న వేసవి కాలాన్ని ద ృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికలు చేపట్టాలని ఎంపీడీవో కే ఉపేంద్ర రెడ్డి అన్నారు. ప్రస్తుత మండలంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామపంచాయతీలు అభివ ృద్ధి జరగాలంటే ,సీజన్లో పొలాలకు నీటిని వస్తున్న రైతుల సమస్యలపై మండల స్థాయి అధికారులుగా మన వంతు క ృషి చేసి పంచాయతీ అభివ ృద్ధికి పాటుపడాలని ఆయన అన్నారు

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా పదవ తరగతి పరీక్ష ఫలితాలు తీసుకొస్తాం



కాశినాయన మేజర్‌న్యూస్ : కాశినాయన మండలంలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా పదవ తరగతి విద్యార్థులను మంచిగా చదివించి నూటికి నూరు శాతం మంచి ఫలితాలను సాధించే దిశగా ప్రణాళికలు వేసామని కాశినాయన మండలం విద్యాధికారి మహమ్మద్ షఫీ తెలిపారు. మండలంలో సుమారు 38 ప్రాథమిక పాఠశాలలు 9 హైస్కూల్ను 2,600 మంది విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటూ ఉన్నారు. వీరికి వంద రోజులు యాక్షన్ ప్లాన్ ప్రకారం ఉదయం, సాయంత్రం, మానిటరింగ్ చేయాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం ఉపాధ్యాయులు లేని చోట సొంత నిధులతో వాలంటీర్ ని ఏర్పాటు చేసి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు పునాదులు వేస్తున్నామని అన్నారు. అలాగే నాయన పల్లె ఎం.పి.పి .పాఠశాలకు విద్యార్థులు ఎక్కువ ఉన్నారని ఇటీవల డీఎస్సీలో ఉద్యోగం సాధించిన మహిళా టీచర్ ఒక్కరేనని ఆ ప్రాంతానికి డిప్యూటేషన్ కానీ మరియు రెగ్యులర్ టీచర్లు కానీ, వాలంటీర్లు కానీ జనవరి 1 నుండి ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సహకరించాలి




**కాశినాయన మేజర్‌న్యూస్ :** కాశి నాయన మండలం అభివృద్ధి చెందాలంటే, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, సమిష్టి గా సహకరించినట్లయితే మండల అభివృద్ధి వేగవత్తమవుతుందని ఎంపీడీవో కే ఉపేంద్ర రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో త్రాగునీరు, ఉపాధి , వీధిలైట్లు, రోడ్లు, పారిశుద్ధ్యం, పైన అందరు దృష్టి పెట్టి అభివృద్ధికి దోహదం చేయాలన్నారు. రానున్న కాలంలో రీ సర్వేలు గ్రామాల్లో వేగవంతం చేయాలని అలాగే సర్పంచులకు సహకరించి పనులు చేయాలని అన్నారు.

## సత్ప్రవర్తనతో జీవించాలని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్




ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ డిసెంబర్ 23 : జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, జిల్లాలో నేర నియంత్రణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ విస్తృత చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో ప్రొద్దుటూరు టూ టౌన్ ఎస్ఐ లు రాఘవేంద్ర రెడ్డి, మహబూబ్ బాషా లు పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, నేరచరిత్ర గల వ్యక్తులు, చెడు నడత కలిగిన వారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ సందర్భంగా ఎస్ఐలు మాట్లాడుతూ సమాజంలో సత్ప్రవర్తనతో జీవించాలని, నేరప్రవృత్తికి పూర్తిగా స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని స్పష్టంగా సూచించారు. నేరాల వైపు వెళ్లకుండా కుటుంబంతో కలిసి గౌరవప్రదమైన జీవనం గడపాలని హితవు పలికారు. అదేవిధంగా, భవిష్యత్తులో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రొద్దుటూరు లో శాంతియుత వాతావరణం కొనసాగించేందుకు, ప్రజల భద్రతే ధ్యేయంగా జిల్లా పోలీసు శాఖ ఇలాంటి అవగాహన, నియంత్రణ చర్యలను నిరంతరం కొనసాగిస్తుందని తెలిపారు.

# వినియోగదారుడా.. మేలుకో...

### వినియోగదారులరా మీ హక్కులు గుర్తించండి నేడు జాతీయ వినియోగదారుల దినోత్సవం...

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఏటా డిసెంబర్ 24న నిర్వహించుకుంటాం. వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 1986 ప్రకారం తమ అవసరార్థం వస్తువులు లేదా సేవలు కొనుగోలు చేసేవారు వినియోగదారులు. కొనుగోలుదారు అనుమతితో ఆ వస్తువులు, సేవలు వినియోగించుకునేవారు సైతం వినియోగదారులే. జిల్లాలో వినియోగదారులకు జరిగే అన్యాయంపై జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం పోరాటం చేస్తుంది. రోజురోజుకూ కొత్త టెక్నాలజీ అందుబాటులో వస్తున్న ఈ తరుణంలో నకిలీ వస్తువులు జాడ్యం మార్కెట్‌ను పట్టి పీడిస్తున్నది. దీనిని అధిగమించడానికి వినియోగదారుల సమాచార కేంద్రం ద్వారా కేసులు వేసి పరిష్కరించవచ్చు.

**వినియోగదారుల హక్కులు**

భద్రత హక్కు: వినియోగదారులు కొనుగోలుచేసే వస్తువులు, పొందే సేవలు తక్షణ అవసరాలు తీర్చేవిగానే కాకుండా దీర్ఘకాలంగా ఉండాలి. అని వినియోగదారుల ఆస్తులకు నష్టం కలిగించకూడదు. ఈ భద్రత పొందడానికి వినియోగదారులు కొనే వస్తువుల నాణ్యతను నిర్ధారించుకోవాలని, వీలైనంత వరకు ఐఎస్ఐ, హెూల్‌మార్క్ చిహ్నాలు ఉన్న వస్తువులను కొనుగోలు చేయాలి.

**సమాచారం పొందే హక్కు:**

వినియోగదారులు కొనే వస్తువులు, పొందే సేవల నాణ్యత ప్రమాణం, ధరల గురించి సంపూర్ణ సమాచారం పొందవచ్చు.

వస్తువుల ఎంపిక హక్కు : అనేక రకాల వస్తువులను, సేవలను తగిన సరసమైన ధరలలో పొందడం వినియోగదారుల హక్కు. అభిప్రాయం వినిపించే హక్కు: వినియోగదారులు వినియోగదారుల వేదికలపై తమ అభిప్రాయాలను వినిపించవచ్చు. ప్రభుత్వం ఇతర సంస్థలు ఏర్పాటుచేసే పలు సంఘాలలో ప్రాతినిధ్యం పొందగల రాజకీయేతర, వాణిజ్యేతర వినియోగదారుల సంఘాలను ఏర్పర్చుకోవడం కూడా ప్రాథమిక హక్కు న్యాయపోరాటం: అన్యాయమైన వాణిజ్య విధానాలను, మోసపూరిత పద్ధతుల నుంచి న్యాయబద్ధమైన రక్షణ పొందడం వినియోగదారుల హక్కు.




**బాధ్యతలు:** గుడ్డిగా ఏ వస్తువూ కొనవద్దు. కొనదలచిన వస్తువు పూర్తి సమాచారాన్ని సేకరించాలి. కాస్మోటిక్స్ ఉత్పత్తులపై తప్పనిసరిగా వస్తువు ధర తయారీ, ఎక్స్‌పైరీ తేదీ, తయారుదారి చిరునామా, వస్తువు బరువును ముద్రించాలి. ఉత్పత్తులపై ముద్రించిన ఎమ్మార్పీపై మరో స్టిక్కర్ అంటించి దాని ధరను మార్చి అమ్మడం నేరం. కొనుగోలు చేసే సమయంలో రసీదు తీసుకోవాలి. కొన్ని వస్తువుల విషయంలో గ్యారెంటీ, వారంటీ కార్డును షాపు యాజమాని సంతకం, ముద్రతో సహా తీసుకోవాలి. ఇవి వినియోగదారుల ఫోరంలో (కోర్టులో) సమర్పించడానికి ఉపయోగపడతాయి.

నష్ట పరిహారం: నష్ట పరిహారం రూ.20లక్షల విలువ వరకు జిల్లా ఫోరంలోను రూ. 20లక్షల నుంచి కోటి వరకు రాష్ట్ర కమిషన్‌లో కోటి రూపాయలకు మించిన పక్షంలో జాతీయ కమిషన్‌లో ఫిర్యాదు చేసుకోవాలి. నష్టం జరిగిన నాటి నుంచి రెండు సంవత్సరాల లోపు ఫిర్యాదు చేయవచ్చు. ఆలస్యానికి తగిన కారణం చూపిస్తే ఆ పై సంవత్సరం వరకు ఫిర్యాదు చేయవచ్చు.

**ఫిర్యాదు చేయడం ఎలా**

ఫిర్యాదు చేసి విధానం చాలా సులువు. తెల్ల కాగితం ఫిర్యాదు వివరాలు రాసి పంపవచ్చు. ఏ న్యాయవాది అవసరం లేకుండా ఎవ్వరైనా వినియోగదారుల సమాచార కేంద్రంకు వెళ్లి నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. అన్ని రకాల వస్తువుల పై ఫిర్యాదు చేసే హక్కు వినియోగదారులకు ఉంది.

# చదవలేదు రాయలేదు. తన కోరిక నెరవేరాలని అక్షరాలు దిద్దుతున్న ఆయమ్మ

### జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు కాశీం వల్లి

కాశీనాయన మేజర్‌న్యూస్ : కాశినాయన మండలం లోని బాలాయపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆయాగా యంబడి బాల నాగమ్మ చాలా కాలంగా పని చేస్తోంది. చదువంటే ఆమెకు మక్కువ కానీ పరిస్థితులు అనుకూలించక నిరక్షరాస్యురాలిగానే ఉంది. ఇటీవలి కాలంలో ఆ పాఠశాల కు బదిలీపై వచ్చిన ఖాసీం వల్లి వచ్చీ రాగానే బాలాయపల్లి పాఠశాలలో బడి తోట ను వేసి ఇటు గ్రామస్తులు అటు మండల విద్యా శాఖాధికారుల మన్ననలు పొందారు. అంతేగాకుండా సెప్టెంబర్ 5 న జిల్లా సర్వోన్నత అధికారి చేత జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందారు. ఉపాధ్యాయ వ ృత్తిని అంకిత భావంతో నిర్వర్తిస్తూ, విద్యార్థుల సర్వతోముఖాభివ ృద్ధికి పాటు పడుతున్న ఆదర్శ ఉపాధ్యాయుడు ఖాసీం వల్లి. ప్రతీ పేద బిడ్డ బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ఆ దిశలో క ృషి చేస్తున్నారు ఖాసీం వల్లి. డిసెంబర్ 8వ తారీఖు నుండి ప్రభుత్వం ప్రతీ పాఠశాలలో జి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం ప్రారంభించి 75 రోజులు యాక్షన్ ప్లాన్ అమలు చేస్తోంది. ఈ యాక్షన్ ప్లాన్ అమలులో ప్రతీ పాఠశాలలో తెలుగు, ఆంగ్లం, గణితం సబ్జెక్టు లలో పిల్లలతో క ృత్యాలు చేయిస్తూ బోధన చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని గమనించిన ఆయమ్మ తనకు కూడా అక్షరాలు నేర్చుకోవాలని ఉందని, ఎప్పటికైనా సరే తను



ఎంతో పవిత్రంగా భావించే బైబిల్ లో కనీసం మొదటి వాక్యం అయినా చదవాలని తన కోరికను వెలిబుచ్చడం తో, ఖాసీం వల్లి సంతోషం వ్యక్తం చేయడమే గాక తప్పకుండా అక్షరాలు నేర్పిస్తానని చెప్పి ఈ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆయమ్మ కి రోజుకో అక్షరం నేర్పుతున్నారు. మహిళ విద్యావంతురాలయితే ఆ కుటుంబం ఉన్నత స్థాయికి చేరుకుంటుందని నమ్మి, ఆమెకు అక్షరాలు దిద్దిస్తున్న ఖాసీం వల్లి ఆదర్శ ఉపాధ్యాయుడని, తమ గ్రామానికి ఇలాంటి ఉపాధ్యాయుడు రావడం తమకు ఎంతో సంతోషంగా ఉందని గ్రామస్థులు తెలిపారు.

# రెండవ రోజు ముగిసిన శివాలయం ఆభరణాల విచారణ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక అగస్త్యేశ్వరాలయంలో స్వామి వారి ఆభరణాల గోల్ మాల్ జరిగినట్లు దేవాదాయ శాఖ అధికారులు నిర్ధారించారు. ఆభరణాల గోల్ మాల్ పై రాయలసీమ జోనల్ జువెలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ పాండురంగారెడ్డి నిర్ధారించారు. రెండవ రోజు ఆభరణాల తనిఖీ పూర్తి చేశారు. అనంతరం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 28.30 గ్రాముల బంగారు, 264.900 గ్రాముల వెండి ఆభరణాలు కనిపించడం లేదన్నారు. మాయమైన ఆభరణాల విలువ 3,20,000 అని తెలిపారు. భక్తులు కానుకల రూపంలో హుండీలో సమర్పించిన 2.129 కేజీల వెండి ఆభరణాలు, 3.100 గ్రాముల బంగారు ఆభరణాలను రికార్డు లలో నమోదు చేయడంలో ఆలయ సిబ్బంది నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. మాయమైన ఆభరణాలను 15 రోజులలో రికవరీ చేస్తామని తెలిపారు. లేని పక్షంలో క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఈఓ వెంకట సుబ్బయ్య ను ఆదేశించామన్నారు. ఈఓ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ తాను ఈ ఏడాది జూన్ 1న బాధ్యతలు చేపట్టానని అప్పటి నుండి నేటి వరకు ఖర్చు చేసిన నిధులపై రికార్డు లు చూపేందుకు సిద్దంగా వున్నానన్నారు. తన కంటే ముందు వున్న ఈఓ రామచంద్రాచార్యులు 2 బంగారు, వెండి ఆభరణాలు తనకు అప్పగించలేదని స్పష్టం చేశారు. ఆభరణాలను తనిఖీ చేయాలని తాను లేఖ రాయడంతోనే తనిఖీ చేపట్టామన్నారు. రిటైర్డ్ ఈఓ రామచంద్రాచార్యులు రెండు సార్లు తాను ఆలయ ఈఓగా పనిచేశానని, తనకన్నా ముందు వున్న ఈఓ శంకర్ బాలాజీ రెండు ఆభరణాలు తనకు అప్పగించలేదని, వాటికి ఆయనే బాధ్యులని వివరించారు. ఛైర్మన్ వంగల నారాయణ రెడ్డి మాట్లాడుతూ తాను ఛైర్మన్ అయిన తర్వాత స్వామి వారి నిధులు దుర్వినియోగం అయినట్లు గుర్తించామని, పూర్తి స్థాయిలో విచారించిన తర్వాత కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్రైజర్ మాధవ స్వామి, దేవాదాయ శాఖ ఇన్స్ పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, పాలకమండలి సభ్యులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## రైతులు దుకాణదారుల నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి



**మైదుకూరు మేజర్‌న్యూస్:** మైదుకూరు మండలం శివపురం గ్రామ పరిధి లోని శివపురం మరియు డాంఖాన్ పల్లెలో రబీ పొలం పిలుస్తోంది కార్యక్రమం మైదు కూరు మండల వ్యవసాయ అధికారి ఇ.బాల గంగాధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహిం చడం జరిగింది. ఇందులో భాగంగాఏవో గారుమాట్లాడుతూ రబి సీజన్లో సాగుచేసిన జొన్న మరియు మినుము మొదలైన పంటల గురించి తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. ఎరువులైన,క్రిమి సంహారక మందులైన, పురుగుమందులైన సిఫారసు చేసిన మోతాదు మేరకు మాత్రమే వాడాలని తెలియజేశారు. రైతులు మాట్లాడుతూ రబి సీజన్ కు పంటల బీమా ఉందా అని అడగడం జరిగింది. అందుకు బదులుగా ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే మీ సంబంధిత రైతు సేవ కేంద్ర సిబ్బంది ద్వారా తెలియజేస్తామని చెప్పడం జరిగింది.అలాగే రైతులు ఎరువులు,పురుగు మందులు మరియు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా ఎరువు దుకాణదారులనుండి మీరు చెల్లించిన అమౌంట్ కు రసీదు రూపంలో బిల్లు తీసుకోవాల్సిందిగా రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో మైదుకూరు మండల వ్యవసాయ అధికారి ఇ.బాల గంగాధర్ రెడ్డి ,సెరికల్చర్ అధికారి గుర్రప్ప, వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, పశు వైద్య సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అఖిలభారత రెడ్డి సంఘం జిల్లా కార్యదర్శి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు నియామకం



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** అఖిలభారత రెడ్డి సంఘం జిల్లా కార్యదర్శిగా ప్రహ్లాద రెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా జగన్మోహన్ రెడ్డి నియామకం చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. ఏ నియామకం పట్ల వారు మాట్లాడుతూ అఖిలభారత రెడ్డి సంఘం లో కలసపాడు మండలం ఎగువ తంబళ్లపల్లె గ్రామానికి చెందిన చంద్రగిరి ప్రహ్లాద రెడ్డిని జిల్లా కార్యదర్శిగా, బద్వేల్ మండలం తిరువెంగళాపురం గ్రామానికి చెందిన బిజవేముల జగన్మోహన్ రెడ్డిని బద్వేలు నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల. వెంకటసుబ్బారెడ్డి లు నియమించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ప్రహ్లాద రెడ్డి, జగన్మోహన్ రెడ్డి సంయుక్తంగా మాట్లాడుతూ మాపై నమ్మకంతో అఖిలభారత రెడ్డి సేవా సంఘంలో పదవి బాధ్యతలు అప్పజెప్పి నియ మించినందుకు జిల్లా వ్యాప్తంగా సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, నియోజక వర్గంలో అఖిలభారత రెడ్డి సంఘాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు మాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** పోలీసులు విధులతో పాటు వారి ఆరోగ్యలపై దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ అన్నారు.దువ్వూరు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ హెడ్ కానిస్టేబుల్ ఎన్.రామకృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు ఆయన కుమార్తె భావనకు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో రూ2.5 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత పోలీస్ కుటుంబాలకు తమ అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి(పరిపాలన) కె.ప్రకాష్ బాబు, ఏ.ఓ కె.వి రమణ, డి.పి.ఓ సూపరింటెండెంట్ శ్రీనివాస్ నాయక్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్ పాల్గొన్నారు.

## నెలాఖరులోగా ప్రతి రైతుకు యూరియా అందకపోతే ధర్నాకు సిద్ధం



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్:** అవసరమైన ప్రతి రైతుకు ఈ నెలాఖరులోపు యూరియా అందించాలని లేకపోతే ధర్నా కూడా వెనుకాడమని మండల పరిషత్ అధ్యక్షుడు వీరనారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎంపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది మనం ప్రభుత్వంలో ఉండి అవసరమైనప్పుడు రైతులకు రసాయనకే అందజేయకపోతే ఎంతో మంది అధికారులు ప్రజా ప్రతినిధులు ఉండి ఏం లాభం అన్నారు. తోట్లపల్లి వద్ద మెగా గురుకులంలో డ్రైనేజీ కంపు కొడుతుందని పొట్లపల్లి సర్పంచ్ లక్ష్మీదేవి సభ దృష్టికి తెచ్చారు వెంటనే ఎస్టిమేట్ తయారు చేసి పనులు పూర్తి చేయాలని ఎంపీపీ కోరారు మండలానికి 38 లక్షల నిధులతో స్మార్ట్ కిచెన్ మంజూరు అయిందని పనులు వేగంగా జరుగుతున్నాయని ఎంఈఓ సభ్యులకు తెలిపారు ముడుమాల ముడుమాల మల్ల గుడిపాడు గ్రామాలకు లోని ఎస్సీ కాలనీలో పాఠశాల గదులు మంజూరైన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని కలెక్టర్ భవనాల మంజూరు చేసిన స్థలం చూపించడంలో రెవెన్యూ సిబ్బంది పట్టించుకోవడంలేదని సభ దృష్టికి తెచ్చారు మరుగుదొడ్డి లేని వారు ప్రభుత్వం చే మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎందుకు 15000 ప్రభుత్వం సమకూర్చిందని ఎంపీపీ తెలిపారు బద్వేలు బ్రహ్మంగారిమఠం ప్రధాన రహదారి ప్రతిపాదనలు 25 కోట్లతో పంపామని త్వరలో మంజూరు అవుతాయని రోడ్లు భవనాల శాఖ ఏయ్ సునీల్ కుమార్ తెలిపారు ప్రస్తుతానికి పెద్దిరాజు పల్లెలో సిసి రోడ్డు మంజూరు అయిందని అలాగే చౌదరి వారి పల్లి నుంచి సిద్దయ్య గారి మఠం వరకు 25 కోట్లతో డబల్ రోడ్డుకు ప్రతిపాదన పంపామన్నారు హైవే రోడ్డు పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు 50 టన్నుల భారీ వాహనాలు తిప్పుతున్నడంతో రోడ్లు ధ్వంసం అయిపోతున్నాయని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ఎంపీపీ ప్రశ్నించారు హైవే వారి ద్వారానే రోడ్లు మరమ్మతులు చేయించాలని కోరారు మండలంలో పశుసంపద ఎక్కువగా ఉందని గొర్రెలు పొట్టేలు మరణాలపై టీం ఏర్పాటు చేసి పరిశీలించాలని ఎంపీపీ పశుసంవర్ధక శాఖ ఏడిని వెంకటసుబ్బయ్య కోరారు కోరారు మండలానికి 17 మెగావాట్ల సోలార్ పవర్ మంజూరు అయిందని ట్రాన్స్కో అయ్యాయి అని ఏ ఈ సభ్యులకు వివరించారు ఉపాధి హామీ పథకంలో పేరు మాత్రం మారిందని 100నుంచి 120 వరకు పని దినాలు పెరిగాయి అన్నారు పెరిగాయని ఏపీవో సభ్యులకు తెలిపారు ఎంపీడీవో రామచంద్ర రెడ్డి పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు హాజరయ్యారు

## అంగన్వాడి కేంద్రాల్లో నాసిరకం సరుకులు - గర్భవతుల ఆరోపణలు



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని దిగువపల్లి గ్రామంలో అంగన్వాడి టీచర్ల వద్ద నుంచి గర్భవతులకు అందజేస్తున్న బియ్యం ప్యాకెట్లలో ఉంటలు కట్టి ఉంచడం వల్ల పురుగు పట్టాయని బాధితులు ఆరోపిస్తున్నారు. నెలల తరబడి నిల్వ ఉంచిన బియ్యం పంపిణీ చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు వాపోతున్నారు. అలాగే అంగన్వాడి కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న గుడ్లు కూడా నాసిరకంగా ఉన్నాయని, కొన్ని గుడ్లు పూర్తిగా చెడిపోయినవిగా ఉన్నాయని గర్భవతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై అధికారులకు ఫిర్యాదు చేసినా వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలని పదేపదే చెబుతున్న అంగన్వాడి వ్యవస్థలో ఇటువంటి లోపాలు చోటుచేసుకోవడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి నాణ్యమైన ఆహార సరుకులు అందించడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీరాములపేటలో ఘనంగా హిందూ సమ్మేళనం




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్‌బీ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ ఎస్ ఎస్) ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భంగా ప్రొద్దుటూరు నగర హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణంలో ఇరవై ప్రాంతాలలో హిందూ సమ్మేళన సభలు నిర్వహిస్తోంది. ముఖ్యంగా హిందువులలో అవగాహన కల్పించడం ఈ సమ్మేళన ఉద్దేశ్యం. వీటిలో భాగంగా మంగళవారం స్థానిక శ్రీరాములపేట లోని కాన్పుల ఆసుపత్రి దగ్గర మంగళవారం సాయంత్రం హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ నాయకులు చీతిరాల నాగార్జున అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా, ముఖ్య వక్తగా హిందూ జాగరణ మంచ్ అఖిల భారత సహ సంఘటన కార్యదర్శి అయిన దేవేంద్రజీ హాజరయ్యి హిందుత్వం యొక్క గొప్ప తనం గురించి వివరించారు. ఈయన ఉజ్జయిని కేంద్రంగా గత 35 సంవత్సరాలుగా సంఘ ప్రచారక్ గా దేశమంతా పర్యటిస్తూ హిందువులకు మార్గ దర్శనం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా శ్రీ బ్రహ్మ పథం పీఠాధిపతి,శ్రీ విశ్వధర్మ పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షులు అయిన కృష్ణమాచార్య, రామాయణ, భారత, భాగవతాలను బోధిస్తూ ప్రవచనాల ద్వారా ప్రజలలో జ్ఞానాన్ని, భక్తిని పెంపొందిస్తున్న శివానంద స్పిరిచ్ వల్ సొసైటీ వ్యవస్థాపకులు పూజ్య స్వామినీ శివదర్శనాంద సరస్వతీ మాతాజీ పాల్గొన్నారు. వీరంతా హిందూ మతం విశిష్టత గురించి హిందువుల జీవన విధానం గురించి మరియు భారత దేశం అభివృద్ధిలో హిందువుల పాత్ర గురించి దివ్య సందేశాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, సంస్కృతి సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మరియు ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు, ప్రొద్దుటూరు నగర హిందూ సమ్మేళన సమితి సమన్వయ కర్త డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. సమన్వయ కమిటీ అనేక హిందూ సంస్కృతిని మరియు సనాతన ధర్మాన్ని గురించిన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించడం జరిగింది. హిందూ సమ్మేళన సమితి, శ్రీరాముల పేట సమన్వయ కమిటీ ఆహ్వానం మేరకు దాదాపు మూడు వేల మంది హిందువులు, బిజేపి నాయకులు, కార్యకర్తలు, హిందూ బంధువులు మరియు పుర ప్రజలు పాల్గొన్నారు.